# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 27 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 344 | పేజీలు 06 | వెల : 6/-



# పరేషాన్ కావద్దు

## ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి.. పార్టీ నాయకులతో కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'ఆరు నెలల్లో అన్నీ తారుమారవుతాయి.. పరేషాన్ కావద్దు' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. పార్టీ నాయకులతో అన్నారు. ఎవరికీ ఎప్పుడూ ఏదీ తక్కువ చేయలేదని, అయినా కొందరు పార్టీ మారడం బాధాకరమన్నారు. అధికార దాహంతో, స్వార్థంతో పార్టీ వీడుతున్న నాయకులపై సుప్రీంకోర్టుకు వెళ్దామని పేర్కొన్నారు. బుధవారం పార్టీ ఎమ్మెల్యేలు బండారి లక్ష్మారెడ్డి (ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి (మల్కాజి గిరి), కాలేరు వెంకటేశ్ (అంబర్‌పేట), దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి (ఎల్బీ నగర్), చామకూర మల్లారెడ్డి (మేడ్చల్) కేసీఆర్‌ను కలిశారు. పలువురు నగర ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరుతారన్న ఊహాగానాల నేపథ్యంలో ఈ ఐదుగురూ కేసీఆర్‌ను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ముఖ్యంగా బండారి లక్ష్మారెడ్డి పార్టీ మారతారని నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులే చర్చించుకోవడం, చేరడం ఖాయమైందని.. ముహూర్తం కోసం చూస్తున్నారన్న మాటలు కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో ఆయన కేసీఆర్‌ను కలవడంతో ఆ ఊహాగానాలకు తెరపడినట్టేనని కొందరు భావిస్తుండగా, మరికొందరు నాయకులు మాత్రం పార్టీ మారే అవకాశాలను కొట్టిపారేయలేమని వాదిస్తున్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలు కేసీఆర్‌ను కలిసి చర్చలు జరిపినప్పుడు మాజీ మంత్రి హరీశ్‌రావు కూడా ఉన్నట్లు సమాచారం. లక్ష్మారెడ్డి వెంట నియోజకవర్గ నాయకులు తరలివెళ్లారు. నాయకులందరూ కేసీఆర్‌తో ఫొటోలు దిగిన అనంతరం అక్కడే భోజనాలు చేశారు. ఆయనను కలిసిన వారిలో మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు. వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు దాదాపు ఐదు గంటల పాటు కేసీఆర్ ఫాంహౌసకు వచ్చిన కార్యకర్తలను కలిశారు.



# ట్రిపుల్‌ఆర్‌కు నిధులివ్వండి

### హైదరాబాద్-విజయవాడ రహదారిని విస్తరించాలి

### కేంద్రమంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రీజినల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్‌ఆర్) దక్షిణ భాగాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి నిధులు మంజూరు చేయాలని, హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిని ఆరు లేన్లకు విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన ఢిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై రాష్ట్రంలోని పలు రహదారుల విస్తరణ, కొత్తగా ప్రకటించాల్సిన జాతీయ రహదారుల గురించి ప్రస్తావించారు. ట్రిపుల్‌ఆర్‌లో 181.87 కి.మీ. పొడవైన దక్షిణ భాగాన్ని కూడా జాతీయ రహదారిగా ప్రకటించి, ఈ ఏడాది ఎన్‌హెచ్‌ఏఐ వార్షిక ప్రణాళికలో నిధులు మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ (ఓఆర్ఆర్ గౌరెల్లి జంక్షన్) నుంచి వలిగొండ-తొర్రూర్-నెల్లికుదురు-మహబూబాబాద్-ఇల్లెందు -కొత్తగూడెం వరకు ఉన్న జాతీయ రహదారి (ఎన్‌హెచ్-930పీ)లో మిగిలిన మూడు ప్యాకేజీల (165 కి.మీ) పనులను త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ ఉన్నారు.

**కేంద్ర మంత్రికి సీఎం విన్నవించిన మరికొన్ని అంశాలు**

కల్వకుర్తి-కొల్లాపూర్-సోమశిల-కరివెన-నంద్యాల మార్గం (ఎన్‌హెచ్-167కే)లో మిగిలిన 32 కి.మీ. పనులతోపాటు ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని కోరారు.

హైదరాబాద్-కల్వకుర్తి రహదారి (ఎన్ హెచ్ 765కే)ని నాలుగు లేన్లకు విస్తరించాలని, అమ్రాబాద్ ప్రాంతంలో నాలుగు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించి, నిధులు మంజూరు చేయాలని కోరారు.

సేతు బంధన్ పథకం కింద 2023-24లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మేడిగడ్డ డిజైన్ ఒకటైతే.. నిర్మాణం మరోరకంగా..



### తుమ్మిడి హెట్టిని పునఃపరిశీలించాలి: కోదండరాం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడిగడ్డ ప్రాజెక్టు డిజైన్ ఒకటైతే నిర్మాణం మరోరకంగా చేశారని, అందుకే అది కుంగిందని టీజేఎస్ అధినేత కోదండరాం అన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత లేదని, నిర్వహణ కూడా సరిగా లేదని ఆరోపించారు. ఈ విషయాలను డ్యామ్ సేఫ్టీ అధికారులే వెల్లడించారని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ సుజల ప్రవంతి పేరుతో కాంగ్రెస్ హయాంలో తుమ్మిడిహెట్టి వద్ద చేపట్టిన ప్రాజెక్టుకు సంబంధించి రూ.800కోట్ల ఖర్చుతో కాల్వల నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. తుమ్మిడిహెట్టిని పునఃపరిశీలన చేసి కొంతమేరకు పనులు చేసినట్లయితే.. అప్పుడు చేపట్టిన కాల్వల ద్వారా నీటిని తీసుకొచ్చే అవకాశం ఉందన్నారు. మేడిగడ్డ తప్పిదానికి బాధ్యులపై చర్యలు తీసుకుని శిక్షలు వేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్తు కొనుగోళ్లకు సంబంధించి విచారణ కమిషన్ వేయాలని అడిగిందే బీఆర్ఎస్ వాళ్లన్నారు. ఇప్పుడు కమిషన్‌కు అర్హత లేదని చెప్పి.. వాస్తవాలు తెలియకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైల్‌రోకో కేసులో కేసీఆర్‌తో పాటు తానూ ఉన్నానని గుర్తు చేసిన కోదండరాం.. ఉద్యమకారులందరిపై కేసులు తొలగించాలని కోరాల్సింది పోయి.. ఆయనపైన ఉన్న కేసులే తొలగించాలనడం విడ్డూరమన్నారు.

# లోక్‌సభ స్పీకర్‌గా ఓం బిర్లా

- మూజువాణి ఓటుతో ఎన్నిక
- వరుసగా రెండోసారి బాధ్యతలు
- ప్రధాని, రాహుల్ అభినందనలు
- మా గొంతు వింటారని ఆశిస్తున్నాం
- విపక్ష పార్టీల ఎంపీల ఆశాభావం



న్యూఢిల్లీ : 18వ లోక్‌సభ స్పీకర్‌గా అధికార ఎన్డీయే కూటమి బలపర్చిన అభ్యర్థి, బీజేపీ ఎంపీ ఓం బిర్లా బుధవారం ఎన్నికయ్యారు. విపక్ష ఇండియా కూటమి అభ్యర్థి కే సురేశ్‌పై ఆయన విజయం సాధించారు. సభలో చేపట్టిన మూజువాణి ఓటింగ్ అనంతరం ఓం బిర్లా గెలిచినట్టు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ ప్రకటించారు. దీంతో గత టర్మ్‌లో కూడా స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన ఓం బిర్లా వరుసగా రెండోసారి ఆ పదవిని చేపట్టారు. రెండోసారి స్పీకర్ అయిన వాళ్లలో ఓం బిర్లా ఐదో వ్యక్తి. స్పీకర్‌గా ఎన్నికైన తర్వాత ఓం బిర్లాకు ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర ఎంపీలు అభినందనలు తెలిపారు. ఆ తర్వాత మోదీ, రాహుల్ వెంట రాగా.. ఓం బిర్లా స్పీకర్ కుర్చీలో ఆసీనులయ్యారు. ఈ సందర్భంగా మోదీతో రాహుల్ కరచాలనం చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ గత టర్మ్‌లో సభ కార్యకలాపాలను నిర్వహించడంలో ఓం బిర్లా సమతుల్యత పాటించారని, చాలా చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకొన్నారని ప్రశంసించారు. పార్లమెంట్ సభ్యుడిగా ఆయన పని కొత్త ఎంపీలకు స్ఫూర్తి అన్నారు. రాహుల్, అఖిలేశ్ యాదవ్ సహా పలువురు విపక్ష ఎంపీలు మాట్లాడుతూ స్పీకర్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు అవకాశాలు ఇవ్వాలన్నారు. ఎంపీల సస్పెన్షన్లు మరో సారి జరుగకూడదని పలువురు విపక్ష ఎంపీలు పేర్కొన్నారు. విపక్షం గొంతును అణచివేసి, సభను నడపటం అనేది ఒక అప్రజాస్వామిక ఆలోచన అని రాహుల్ బీజేపీ ప్రభుత్వానికి కౌంటర్ ఇచ్చారు.

**ఓంబిర్లా పేరు ప్రతిపాదించిన మోదీ**

బుధవారం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. కొత్త సభాపతిగా ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని మోదీ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా పలువురు ఎన్డీయే ఎంపీలు బలపర్చారు. అనంతరం ఇండియా కూటమి తరపున కే సురేశ్ పేరును శివసేన(యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ ప్రతిపాదించారు. దీన్ని పలువురు విపక్ష సభ్యులు బలపర్చారు. అనంతరం తీర్మానంపై ఓటింగ్ కోసం విపక్షం పట్టుబట్టకపోవడంతో ప్రొటెం స్పీకర్ మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించారు. తర్వాత ఓం బిర్లా గెలిచినట్టు ప్రకటించారు.

**అందరి మాట వినడమే ప్రజాస్వామ్య బలం: స్పీకర్**

స్పీకర్ కుర్చీపై ఆసీనులైన అనంతరం ఓంబిర్లా మాట్లాడుతూ అధికార, విపక్షాలు కలిసి సభను నడుపుతాయని అన్నారు. ప్రతి ఒక్కరి మాట వినడమే ప్రజాస్వామ్య బలమని పేర్కొన్నారు. సభ ఎలాంటి ఆటంకాలు లేకుండా నడుస్తుందని ఆశిస్తున్నానని పేర్కొన్న ఓంబిర్లా.. విమర్శలు ఉండొచ్చు కానీ, ఆటంకాలు ఏర్పరచడం సభ సంప్రదాయం కాదని పేర్కొన్నారు. సభ్యులందరూ పార్లమెంటరీ సంప్రదాయాలను ఉన్నతంగా పాటించాలని కోరారు. కాగా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీని స్పీకర్ ఓంబిర్లా గుర్తించారు. ఈ మేరకు లోక్‌సభ సెక్రటేరియట్ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.

**ఏకాభిప్రాయం రాకపోవడంతో తప్పని ఎన్నిక**

దశాబ్దాలుగా సంప్రదాయంగా వస్తున్న స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవంపై అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటముల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పోటీ అనివార్యమైన విషయం తెలిసిందే.

# అనర్హత వేటు వేయాల్సిందే

### పోచారం, సంజయ్‌ని అనర్హులుగా ప్రకటించాలి

### స్పీకర్‌కు మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడేదాకా విడిచిపెట్టబోమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి తేల్చిచెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌పై స్పీకర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పిటిషన్‌ను స్వీకరించడానికి స్పీకర్ సమయం ఇవ్వకపోవటంతో తమకు ఉన్న మార్గాల ద్వారా ఆయనకు చేరవేశామని తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ సీనియర్ నేత గ్యాదరి బాలమల్లు తదితరులతో కలిసి జగదీశ్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ టికెట్‌పై గెలిచిన ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌ని తక్షణమే అనర్హులుగా ప్రకటించాలని కోరేందుకు తాము స్పీకర్‌ను కలిసేందుకు మంగళవారం నుంచి ప్రయత్నిస్తున్నామని చెప్పారు. తమకు సమయం ఇచ్చే విషయాన్ని పరిశీలించి చెప్తానని స్పీకర్ ఫోన్‌లో సమాధానం ఇచ్చారని తెలిపారు.

మిగతా 2లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
27-06-2024



## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**ఏసీపీ శ్రీనివాస్..**




టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్


యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని బోధన్ డివిజన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్త బస్ స్టాండ్ మీదుగా తిరిగి అంబేద్కర్ చౌరస్తా వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, రూరల్ సీఐలు వీరయ్య, నరేష్, ఎస్సై లు నాగ్ నాథ్, రామారావు, విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసిఆర్ వెంటే ఉంటాం

**రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు యశ్వంత్**

**తెలంగాణ ప్రజల యోగక్షేమాలే బీఆర్ఎస్ ఎజెండా**

**ఇలాంటి సమయంలో ఓపిక పట్టాలి..విద్యార్థి నాయకులు యశ్వంత్**



టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు వెంటే ఉంటామని రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు యశ్వంత్ తెలిపారు. యశ్వంత్ ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల యోగక్షేమాలే బీఆర్ఎస్ ఎజెండా అని, ఇలాంటి సమయంలో ఓపిక పట్టాలని అన్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లేకపోవడం వల్ల విద్యుత్తు, తాగు నీటి సరఫరా వంటి అనేక అంశాల్లో నష్టం జరుగుతున్నదనే అంశాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని, పార్టీలోని అన్నిస్థాయిల్లోని ప్రజాప్రతిని ధులు, నాయకులు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలని ఈ సందర్భంగా నేతలకు కేసీఆర్ సూచించారని అన్నారు. తాము ఎట్టిపరిస్థితుల్లో పార్టీ మారే సమస్యేలేదని, పార్టీ మారేవాళ్లమే అయితే కేసీఆర్ వెంటనే ఉంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## నర్సింగ్ వృత్తి మానవతా విలువలు, బాధ్యతతో కూడుకున్నది

**మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా,**

**జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్**

**సుమారు 200 మందికి ఘనంగా బ్యాడ్జింగ్ సెర్మని వేడుకలు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ వైద్య విభాగం

ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి ఎంతో బాధ్యతతో పాటు మానవతా విలువలతో కూడుకొని ఉన్నదని జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ సూచించారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ తెలంగాణా ఆధ్వర్యంలో 2024 నర్సింగ్ బ్యాచ్ కి ఘనంగా బ్యాడ్జింగ్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇందిరా, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఇందిరా, డాక్టర్ ప్రతిమ రాజ్ ముందుగా అందరికీ అభినందనలు తెలియజేసి నర్సింగ్ సిబ్బంది ఒక ప్రక్క కాంట్రాక్ట్ లో పని చేస్తూనే మరో ప్రక్క చదువుతూ ఎంతో కష్టపడి మీరు సాధించుకున్న మీ ఉద్యోగానికి సరియైన సార్ధకత చేకూరాలంటే మీరు మీ విధులను సక్రమంగా నిర్వహించాలని, రోగులతో సరియైన సత్ప్రవర్తన కలిగి ఉండాలని, ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ వినయశీలురై భవిష్యత్తులో మరింత అభివృద్ధిని సాధించాలని సూచించారు. నర్సింగ్ వృత్తి చాలా బాధ్యతాయుతమైనదని, మానవతా విలువలతో కూడుకున్నదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మన జిజిహెచ్ నిజామాబాద్ లోని కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులలో 98 శాతం మంది ఉత్తీర్ణత సాధించి రెగ్యులర్ కావడం గర్వ కారణంగా ఉందని అన్నారు. అనంతరం ప్రతి ఒక్క నర్సింగ్ అధికారికి వారి వృత్తికి చిహ్నమైన బ్యాడ్జిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ నర్సింగ్ గ్రేడ్ 1,లలిత, చంద్రకళ నర్సింగ్ గ్రేడ్ ఎం ఎస్ వి ఎల్ పార్వతి,శివ పారిజాతం,నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనర్హత వేటు వేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)..

కానీ మంగళవారం రాత్రి దాకా ఆయన నుంచి పిలుపు రాలేదని చెప్పారు. తిరిగి బుధవారం కూడా పలుమార్లు స్పీకర్‌ను కలిసేందుకు ప్రయత్నించగా.. ఆయన వికారాబాద్ పర్యటనలో ఉన్నట్టు స్పీకర్ ఓఎస్డీ సమాధానం ఇచ్చారని తెలిపారు. దీంతో ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్‌ను స్పీకర్‌కు ఈ–మెయిల్ చేయటమే కాకుండా స్పీడ్‌పోస్ట్ ద్వారా కూడా పంపించామని, శాసనసభ కార్యాలయానికి సైతం తమ పిటిషన్‌ను పంపామని వివరించారు.

# జర్నలిస్టులను అణచివేస్తున్న అధికారులు

**ప్రశ్నిస్తే విలేకరుల పై కేసులు**

టైమ్స్ ఆఫ్ వార్త మోతె



కోదాడ మోతె ప్రశ్నిస్తే విలేకరుల పై కేసులు పెడుతున్న మోతె తహశీల్దార్ బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం .లో గతం లో జరిగిన అవినీతి అక్రమాల పై గడిసిన రెండు రోజుల క్రితం టైమ్స్ ఆఫ్ వార్త దిన పత్రిక లో వచ్చిన కథనం పై స్థానిక టైమ్స్ ఆఫ్ వార్త పై విలేకరి తహసీల్దార్ నీ వివరణ అడగటానికి వెళ్ళగా కంప్యూటర్ ఆపరేటర్ తహసీల్దార్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెల్లినట్లు సమాచారం ఇవ్వడం తో ధరణి లో జరుగుతున్న అక్రమాలను వెలికి తీయడానికి ధరణి ఆపరేటర్ ను ఫోటో తీయడం జరిగిందని సిబ్బందిలో ఒకరు తహసీల్దార్ ఫోన్ లో సమాచారం ఇవ్వగా తహసీల్దార్ యస్ ఐ కి పిర్యాదు చేసి హుట హుటీనా కార్యాలయలనికి చేరుకున్నారు. మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులైన విలేకరి లక్ష్మణ్ ను సుమారు ఒక గంట ముప్పై నిమిషాల పాటు ప్రశ్నించి,అవమాన కరంగా మాట్లాడి.మీకు సమాధానం చెప్పడానికి .నాకు సమయం లేదని. దాబాయిస్తూ. అక్రిడేషన్ కార్డులు ఉన్న విలేకరులు మాత్రమే తహసీల్దార్ కార్యాలయం లోకి. రావాలని హుకుం జ్యారి చేశారని లక్ష్మణ్ కు జరిగిన అవమానం తో పలువురు విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది తహసీల్దార్ ఛాంబర్ లో ఇద్దరు అర్ ఐ లు సినియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్ లు రికార్డు అసిస్టంట్ లు కంప్యూటర్ ఆపరేటర్ లు విలేకరి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ అవమాన కారంగా మాట్లాడుతూ మానో భావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించి తిరిగి విలేకరి పైన తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది యస్ ఐ కి పిర్యాదు చేయడం. జరిగిందని దీనిని ఖండిస్తూ మండల మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల కమిటీ ప్రజా గొంతుకగా పనిచేసే విలేకరులను అణిచివేయాలని చూస్తే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని పత్రిక ప్రకటనలో హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్పుల సాయి కృష్ణ గట్టి గుండ్ల రాము జిల్ల పల్లి శివ కృష్ణ పి యస్ రాము గురిజాల వెంకన్న పల్లెల లక్ష్మణ్ కొండ ఉదయ్ దారమల్ల ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

మత్తు పదార్థాల నియంత్రణపై మెండోరా పోలీస్ ఆధ్వర్యంలో పోచంపాడు బాలుర గురుకుల పాఠశాల కళాశాల విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది పోచంపాడు చౌరస్తా వరకు ర్యాలీతో విద్యార్థులచేజి మత్తుకు బానిస కాకుబిబిజీవితం కోల్పోకు యువత మేలుకో... జీవితం తెలుసుకో డ్రగ్స్ తరిమికొడదాం..యువతను కాపాడుకుందాం జీవితాన్ని మత్తులో ముంచకు.. కుటుంబాన్ని రోడ్డున పడవేయకు నినాదాలతో పోచంపాడు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మెండోరా పోలీస్ స్టేషన్ అధికారి శ్రీనివాస్ యాదవ్ యువతను విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల యువత పైన ఆధారపడి ఉ ందని నేటి యువతరం గంజాయి డ్రగ్స్ లకు గురి అయ్యి వారి వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని చెడు వ్యసనాలకు యువత ఎక్కువ ప్రభావం ఉంటుందని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల ప్రిన్సిపల్ తార సింగ్ మాట్లాడుతూ ముందు జీవితాల కోసం మనమే కారణమని చెడు వ్యసనాలకు దూరంలో ఉండాలని గ్రామాల్లో పట్టణాల్లో పరిసర ప్రాంతాల్లో




యువకులు ప్రభావం ఎక్కువగా ఉంది విద్యార్థులకు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది చరణ్ ఓం ప్రకాష్ పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ సురేందర్ సంజీవ్ పాఠశాల కమిటీ మెంబర్ అక్తర్ జ్ఞాని గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా క్లైమ్ అందజేత



టైప్స్ ఆఫ్ వార్త – మెండోరా

కమ్మర్పల్లి గ్రామంలో జరుకుల గంగుబాయి శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ లో సంతోష్ నాయక్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పాలసీ చేయడం జరిగింది పాలసీ చేసిన ఆర్నెల్ల వ్యవధిలో అకాల మరణం జరిగింది. ఈ సందర్భంగా నామిని కుమారి మాలోతు సుజాతకి రూ.4 లక్షల 37 వేల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ చెక్కును అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సతీష్ ఏజీఎం అధ్యక్షులు సంకట రవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గారి చేతుల మీదుగా చెప్పిన అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్మూర్ బ్రాంచ్ ఆఫీసర్ గౌరవనీయులు నగేష్ సందీప్ ఆర్మూర్ బ్రాంచ్ మేనేజర్ హరి అసిస్టెంట్ మేనేజర్ డెవలప్మెంట్ ఆఫీసర్ శేఖర్ అజయ్ సంతోష్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 క్వింటాళ్లకు పైగా నిషేధిత గంజాయి దహనం

భారీ ఎత్తున నిషేధిత గంజాయిని దహనం చేసినట్లు డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, సికింద్రాబాద్ రైల్వే ఎస్పి చందనా దీప్తి తెలిపారు. 2021 నుంచి 2023 మధ్య కాలంలో వివిధ రైల్వేస్టేషన్లలో పట్టుబడిన గంజాయిని యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండల, తొక్కాపురంలో రొమా కంపెనీలో దహనం చేశామని బుధవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. విడతల వారీగా సికిందరాబాద్, వరంగల్, కాచిగూడ, కాజీపేట, నిజామాబాద్, నల్లగొండ, హైదరాబాద్, వికారాబాద్, రైల్వేస్టేషన్ల పరిధిలో 15 క్వింటాళ్ల 75 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకున్నారని అన్నారు.

## పాఠశాలలపై చర్యలు చేపట్టాలి...



టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ బోధన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ సెక్రెటరీ అమృత్ చారి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పుస్తకాలు అమ్మటానికి అనుమతి లేకున్నా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులు వసూలు చేస్తున్నారని, పభుత్వ గుర్తింపు పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ నగర కార్యదర్శి మొగులాజీ, ఏబీవీపీ అనిల్, సిద్దు, నవీన్, విలాస్, సాయి, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డీవీకే ఆశయాలు కొనసాగిద్దాం




**సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆలిండియా**

**కార్యదర్శి కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

విప్లవోద్యమ నాయకుడు, ఆదర్శ కమ్యూనిస్టు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ డీ. వీ. కృష్ణ స్మారక స్థూపావిష్కరణ, వర్ధంతి సభ సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రేడియో స్టేషన్ ఎదురుగా డీవీకే నగర్ లో విప్లవ స్ఫూర్తితో జరిగింది. ముందుగా రేడియో స్టేషన్ నుంచి సభాస్థలి వరకు భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఆలిండియా కార్యదర్శి కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాగూర్ డీ. వీ. కృష్ణ స్మారక స్థూపాన్ని ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కామ్రేడ్ డి. వి. కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు అని, విప్లవోద్యమానికి, ఆయన చేసిన కృషి అజరామరం అని కొనియాడారు. కామ్రేడ్ డీవీకే సైద్ధాంతిక, రాజకీయ రంగాలన్నింటినీ నిశితంగా పరిశీలన చేసి సరైన సిద్ధాంతం కోసం మొక్కవోని పోరాటం చేశాడన్నారు. 50 సంవత్సరాల విప్లవ జీవితమంతా విప్లవోద్యమం నిర్మించడానికి, అతివాదాన్ని మితవాదాన్ని వ్యతిరేకించి నిలబడ్డాడని అన్నారు. పార్టీని సరైన పంథాలో తీర్చిదిద్దడానికి కృషి చేశాడన్నారు. కామ్రేడ్ డీవీ కృష్ణ ఆశలు, ఆకాంక్షలు, ఆశయాలు ఉన్నతమైనవన్నారు. ఆయన ఆశయాల కొనసాగింపే ఆయనకు మనమిచ్చే వినమ్ర విప్లవాంజలి అవుతుందన్నారు. సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, లౌకికత్వం ప్రశ్నార్ధకంగా మారుతున్న పరిస్థితి ఉన్నదన్నారు. ముఖ్యంగా ఒకప్పుడు నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడిన, విప్లవోద్యమాలను అక్కున చేర్చుకున్న ఉత్తర తెలంగాణ, పార్లమెంటు ఎన్నికల్లో ఫాసిస్టు బీజేపీ ఎంపీలను గెలిపించడం బాధాకరమన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం పరీక్ష పేపర్లను లీకులు చేస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రుల జీవితాలతో ఆటలు ఆడుకుంటున్నారనీ అన్నారు. పాలకవర్గాలు ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ప్రజావ్యతిరేక చర్యలను అవలంబిస్తుందన్నారు. ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ విధానాలను వేగంగా అమలు చేస్తున్నాయన్నారు. ఈ పాలకవర్గాల ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత మన మీద ఉందన్నారు. ప్రజా ఉద్యమాలతో పాలకవర్గాల మెడలు వంచడమే కామ్రేడ్ డీవీకేకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓపీడీఆర్ జాతీయ అధ్యక్షుడు భాస్కర్ రావు, న్యూడెమోక్రసీ జాతీయ నాయకుడు వేములపల్లి వెంకట్రామయ్య, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు కే. యాదగిరి, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కే. రాంచందర్, కే. రమ, వి. ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. నరేందర్, పి. రామకృష్ణ, జిల్లా నాయకులు బి. దేవారాం, ఎం. వెంకన్న, డీ. రాజేశ్వర్, అల్గోట్ రవీందర్, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి. గోదావరి, కే. సంధ్యారాణి, పార్టీ జిల్లా నాయకులు ఎం. ముత్తెన్న, సాయగౌడ్, కే. గంగాధర్, బి. మల్లేష్, సురేష్, గంగాధర్, కిషన్, మురళి, రమేష్, సత్తెక్క, కిషన్, వివిధ ప్రజాసంఘాల బాధ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 27-06-2024
3

# జిల్లా వ్యాప్తంగా పాఠశాలల బంద్ విజయవంతం



ఏబీవీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించాలని, అలాగే విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాన్సువాడ శాఖ వ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలను బంద్ పిలుపు ఇవ్వడం జరిగింది. బిఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ గూడెం శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితిలి సకాలంలో పాఠ్య పుస్తకాలు పంపిణీ జరగక విద్యార్థులు విద్యకు దూరం కావాల్సి వస్తుంది అని తెలిపారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రైవేటు పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తూ (పుస్తకాలు, యూనిఫామ్ ,బెల్ట్ టై) వంటి అమ్ముకుంటూ విచ్చలవిడిగా రాజ్యం ఏలుతున్నారని పలుమార్లు పుస్తకాలు అమ్ముతున్నారని ఆధారాలతో ప్రత్యక్షంగా అధికారులకు పట్టించిన నామమాత్రపు చర్యలు తీసుకుని ప్రవేట్ యాజమాన్యాలు ఇచ్చే సొమ్ముకు అమ్ముడుపోతున్నారు. ఇకనైనా జిల్లా విద్యాధికారి మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు న్యాయం చేయాలని వార్తలు. అలాగే అనుమతి లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల పైన చర్యలు తీసుకొని నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలలకు గుర్తింపును రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా మెగా డీఎస్సీ ద్వారా అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది సత్వరమే భర్తీ చేయాలని అలాగే ప్రైవేట్ పాఠశాలలో 25% పేద మధ్య తరగతి విద్యార్థులకు కేటాయించాలి. ఫీజులు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.లిఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి, ఉపాధ్యాయ కొరత లేకుండా అధ్యాపక అధ్యపై కేతర సిబ్బందిని నియమించాలి.ఖాళీగా ఉన్నటువంటి డిఇ ఓ ,ఎంఈఓ, పోస్టులను భర్తీ చేయాలి. విద్య హక్కు చట్ట ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం పేద విద్యార్థులకు కేటాయించాలి.ప్రభుత్వ గుర్తింపు లేని పాఠశాలల్లో తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలి అని ఆయన తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు ప్రమోద్, వెంకటేష్, గంగాధర్ ,విజయ్, కార్తీక్, అశోక్, ప్రవీణ్ , తదితరులు ,పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మహారాష్ట్ర లోని వార్ధ సేవాగ్రం ఆశ్రమంలో జాతీయ రాజీవ్ పంచాయతీ రాజ్ సంఘటన్ అధ్యక్షులు మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యకర్తల క్యాంప్ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా దేశంలో 23 రాష్ట్రాలకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ విస్తరణ, మహాత్మ గాంధీ ఆశయాలు, ఆలోచన, సమాజ సేవ గురించి వివరించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్ జి పి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు హర్షవర్ధన్ పాల్గొన్నారు.

# తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ ఆధ్వర్యంలో విద్యారంగా సమస్యలపై పోరాడతాం

### తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నిజామాబాదద్ జిల్లా విద్యారంగా సమస్యల పరిష్కారానికై విద్యార్థుల సమస్యల కోసం తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో సంక్షేమ వసతి గృహాలలో మౌలిక వసతులు లేక పేద విద్యార్థులు అనేక తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కావున వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులతో పాటు, విద్యార్థులకూ స్కాలర్ షిప్,పీజు రియాంబర్స్మెంట్ వెంటనే ప్రభుత్వం చెలించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వని డిమాండ్ చేశారు.పేద తరగతి వర్గాల విద్యార్థులకూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వని కోరారు.

# గీత హై స్కూల్ నందు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

### పాల్గొన్నా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మాదక ద్రవ్యాలకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా ఎస్పీ,బాలస్వామి,అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాల బాలికలు,తో చేపట్టిన ర్యాలీను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తాలోమానవహారం నిర్వహించి డ్రగ్ దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు.మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది.అనంతరం మెదక్ పట్టణంలో గీతా హై స్కూల్ నందు మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సందర్భంగా " సాక్ష్యం స్పష్టంగా ఉంది... నివారణ పెట్టుబడి" అనే అంశం పై జరిగిన సమావేశంలో ప్రసంగించిన కలెక్టర్. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద, సిహెచ్ జితేందర్ సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా ఎస్పీ,బాలస్వామి,అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.




# మినీ గురుకులం( ఎస్టీ బాలికల)లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

### జూలై 2 వరకు చివరి గడువు..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి .మాచారెడ్డి మండలంలోనిగిరిజన సంక్షేమ మినీ గురుకులంలో ఒకటవ తరగతిలో 30 కొత్త అడ్మిషన్లు, 2 వ తరగతి నుండి 5 వ తరగతిలో మిగిలిన ఖాళీ సీట్లకు ఎస్టీ విద్యార్థినులు వచ్చే నెల 2 వరకు దరఖాస్తు చేసుకోవాలని రీజినల్ కో ఆర్డినేటర్ టి.సంపత్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆమోదం ప్రకారం అడ్మిషన్లు పూర్తి చేస్తామన్నారు. ఆసక్తిగల ఎస్టీ బాలికలు సంబంధిత పాఠశాలలో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. మాచారెడ్డి, నాచిపల్లి మండలాలకు చెందిన విద్యార్థినులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సీట్లు మిగిలిన పక్షంలో ఇతర మండలాల వారికి అవకాశం ఇస్తామన్నారు. ఒకటవ తరగతిలో చేరే విద్యార్థులు ఐదు సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న బాలికలు ఆధార్ కార్డ్, జనన, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతోపాటు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలను తీసుకొని దరఖాస్తులు సంబంధిత మినీ గురుకుల కార్యాలయాల లో సమర్పించాలన్నారు. విద్యార్థులను లాటరీ పద్ధతిన ఎంపిక చేసి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. మినీ గురుకులాల్లో సీబీఎస్ఈలో విద్యాబోధన ఉంటుందని చెప్పారు. జూలై 5 న లాటరీ ద్వారా విద్యార్థినులు ఎంపిక జిల్లా అదనపు కలెక్టర్ సమక్షంలో ఉంటుందని అన్నారు. మాచారెడ్డి, నాచుపల్లి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న బన్న లక్ష్మణ్ దాస్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని కాసీపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సామాజిక కార్యకర్త,స్వేరోస్ రాష్ట్ర నాయకులు,సింగరేణి ఉద్యోగి బన్న లక్ష్మణ్ దాస్ అంబేద్కర్ జాతీయ అవార్డుని అందుకున్నారు.మంగళవారం రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమీ(బీఎస్ఏ) వారిచే అంబేద్కర్ జాతీయ అవార్డు ను బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, బన్న లక్ష్మన్ దాస్ పని చేసిన ప్రతి పనిలో ఫలితం తీసుకురావడంలో నేర్పరి అని,ఏ సంస్థ లో చేసిన ప్రజలకు దగ్గరగా ఉండి కష్టపడి చేయగలరని, అంబేద్కర్ నేషనల్ అవార్డు తెలంగాణ నుండి తీసుకోవడం ఆనందించదగినదని తెలిపారు. 2002 లో సా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసి మారుమూల ప్రాంతాల్లో విద్యా వ్యాప్తి,వైద్య ఆరోగ్య, పర్యావరణ అంశాలపై కృషి చేయడం గొప్పదని వారు అన్నారు.స్వేరోస్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు,తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ ఐనాల సైదులు,సర్పంచ్ తిరుపతి లతో కలసి ఈచ్ వన్ టీచ్ టెన్ కార్యక్రమం మంచి ఫలితాలను అందించిందని,అలాగే మంచిర్యాల ఎన్టీఆర్ నగర్ లో విద్యార్థులు, తల్లిదండ్రులలో కలిసి అధికారుల సలహాలతో 100 శాతం అక్షరాస్యతను సాధించడం జరిగిందని అన్నారు.అనంతరం అవార్డు గ్రహీత లక్ష్మణ్ దాస్ మాట్లాడుతూ హరితహారంలో మొక్కలను పెంచడం, చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను ప్రజలలో అవగాహన కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక అంశాలపై మొదటి నుండి పని చేయడం వల్లనే అవార్డు వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారులు, కవి,గాయకులు,రచయిత, కాంగ్రెస్ నాయకులు దరువు ఎల్లన్న,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఓయు జెఏసి కన్వీనర్ దుర్గం భాస్కర్, ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్,మాజీ ఎంపిటిసి బన్న స్వరూప కుటుంబ సభ్యులు,యోగ శిక్షకులు,బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కార్యదర్శి బాదే వెంకటేష్ లు పాల్గొన్నారు.కాగా సింగరేణి ఉద్యోగికి అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, లక్ష్మణ్ దాసును పలువురు అభినందించారు.

# దోమల నివారణకు చర్యలు చేపట్టండి, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపండి

### ఎమ్మెల్యే కు వినతి పత్రం రేయిన్బో విష్టాస్ అధ్యక్షులు మధుసూదనరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి డివిజన్ లో కాముని చెరువు, మైసమ్మ చెరువు, ముల్లకత్వ చెరువు ల్లో కలుషిత జలాల వలన పేరుకు పోయిన గుర్రపుడెక్క తో విపరీతమైన దోమల తో పగలు రాత్రి అనే తేడా లేకుండ వాటి బారిన పడి రోగాల పాలవుతున్న ఈ చెరువుల చుట్టుపక్కల ఉన్న 2572 కుటుంబాలు దాదపు 10 వేల పైచిలుకు జనాభా కలిగిన రెయిన్బో విష్టాస్ రాక్ గార్డెన్, 1290 కుటుంబాలు 4 వేల పైచిలుకు జనాభా, రెయిన్బో విష్టాస్ ఫేస్1 450 కుటుంబాలు దాదాపు 2 వేల జనాభా చుట్టుపక్కల కాలనీలైన సేవాలాల్ నగర్,రాఘవేంద్రనగర్,కైత్లాపూర్, మైస్టిక్ హిల్స్, సప్దార్ నగర్, ఆంజ నగర్, గాయత్రి నగర్ కాలనీల దోమల సమస్య కు కైత్లాపూర్, సేవాలాల్ నగర్ మధ్య ఉన్న ఇరుకైన రోడ్డు విస్తరణ కు నోచుకోక తద్వార నిత్యం విపరీతమైన రద్దీ కారణం గా ట్రాఫిక్ సమస్య కు పరిష్కారం చూపమని స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ని కలిసి వినతిపత్రం అందజేసిన రేయిన్బో విష్టాస్ అధ్యక్షులు బండి. మధు సూదనరెడ్డి, రామిడి.ప్రమోద్ రెడ్డి,టి.రామ్ కిరణ్,పూసపాటి దీప్తి, పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100%హాజరు నమోదు కావాలి

### జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వపాఠశాలల విద్యా విధానాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని పాఠశాలల్లో పనిచేసే సైన్స్, మ్యాక్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు గ్రౌండ్ లెవెల్ లెర్నింగ్ పైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో అమలు పరచాలని ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికలు రూపొందించాలి.ఈ శిక్షణా కార్యక్రమాలు జులై -02 లోపల జరగాలన్నారు.అన్ని ఆవాస ప్రాంతాల్లో పిల్లలుబడిలో చేరారు అనే విధంగా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ దగ్గర నుండి సర్టిఫికెట్ వచ్చేనెల 7వ తారీకు వరకుసమర్పించాలన్నారు పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుల దగ్గర నుండి తీసుకొని ఈ నెల చివరి వరకు అందజేయాలన్నారు.ఏ విద్యార్థి అయినా చదువు మధ్యలో ఆపేసి ఉన్నట్లయితే అటువంటి వారిని మండల విద్యాశాఖ అధికారులు గుర్తించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు.01 తరగతి నుండి 5, తరగతి నుండి పదవ తరగతులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.పదవ తరగతిలో చేరి వివిధ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న పిల్లలకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన అందించాలని తద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. వీటికి సంబంధించి జూలై 4వ తారీఖు ఉదయం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు,మధ్యాహ్నం ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ కు విరిగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు 10వ తరగతిలోఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక బోధన ఏర్పాటు చేయాలన్నారు ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,మండల విద్యాశాఖ అధికారులు మెదక్ నర్సాపూర్,కోఆర్డినేటర్లుసుదర్శన్ మూర్తి సతీష్ నవీన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



# గంజాయి, డ్రగ్స్‌ను తరిమి వేయాలి

### యస్ ఐ యాధ వెందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె గ్రామాల్లో మత్తు కలిగించే గంజాయి డ్రగ్స్‌ను తరిమి వేయాలని యస్ ఐ యాద వెందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటి మరియు హెల్త్ సిబ్బంది ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామలలో ఏలాంటి అసంఘిక కార్యక్రమాలు జరిగితే సమాజ వ్యవస్థ పూర్తి గా ధ్వంసం అవుతుందని చెప్పారు. చిన్న వయస్సు పిల్లలు గంజాయి, డ్రగ్స్, పాన్ మసాలా, గుట్కాల బారిన పడకుండా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు మాట్లాడుతూ వస్తున్న వర్ష కాలం సీజన్ లో సీజనలో వ్యాధులకు బారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కమలమ్మ హెల్త్ అసిస్టెంట్ రవి కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నంద కిషోర్ , ప్యారా లీగల్ వాలంటరీ లు గట్టి గుండ్ల రాము, పల్లెల రాము, బొడ్డు సాలయ్య, పల్లెల లక్ష్మణ్ ,అంగన్వాడీ టీచర్ డి పద్మ , ఆశ కార్యకర్తలు లక్ష్మి , ఉపాధ్యాయురాలు లక్ష్మి, కామేశ్వరి, కవిత ,ఉషా రాని తదితరులు పాల్గొన్నారు



TIMES OF VARTHA (27-06-24)ff_times of varha main (13-2).qxd 6/27/2024 6:08 AM Page 4





## ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ 108 సర్వీసెస్‌లో శిక్షణ కార్యక్రమం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

ఉమ్మడి నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో 108లో పనిచేస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్స్, పైలట్ లకు జిల్లా పశువైద్య శాలలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈఎంటి లకు సీపీఆర్, ఏఈడీ, ఎయిర్ వే మెంటనన్స్, రాపిడ్ ట్రామ, కార్డియాక్ మానిటరింగ్, స్ప్లింటింగ్, నెభ్యులైజషన్, బ్లీడింగ్ కంట్రోల్, అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులకు అందించాల్సిన ప్రథమ చికిత్స, తీసుకోవసిన జాగ్రత్తల పై శిక్షణను ఇచ్చారు. అదేవిధంగా పైలట్ ల శిక్షణలో భాగంగా అంబులెన్స్ మెంటనన్స్, ఆయిల్ చేంజ్, టైర్ మెంటనన్స్, గేర్ బాక్స్, ఇంజిన్ మెంటనన్స్, స్ట్రేచర్ మెంటనన్స్ లో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో క్షతగాత్రులను ఎలా తరలించాలి అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ప్రతి ఆరునెలలకోసారి సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఎం ఎల్ సి డిపార్ట్మెంట్ డాక్టర్ ఎస్. రవి, వై. ప్రమోద్, ప్రోగ్రాం మేనేజర్ రవి కుమార్, ఈఎంఈ విజయేందర్, లింగాచారి, 108 సిబ్బంది ఈఎంటి, పైలట్లు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దాం





### బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సమాజం నుండి మాదకద్రవ్యాలను తరిమేసి, మాదకద్రవ్యాల రహిత సమాజాన్ని భావితరాలకు అందిద్దామని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ పిలుపునిచ్చారు. బుధవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపీఎస్ ఉత్తర్వుల ప్రకారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గంజాయి, మత్తు పదార్థాలు మొదలైన అంశాలపై సర్కిల్ పరిధిలో పలు అవగాహన కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు, ర్యాలీలు నిర్వహించారు. ముందుగా సింగరేణి ఏరియాలోని కేకే 5 గని పై ఉదయం మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించి, కార్మికులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల అంశంపై అవగాహన కల్పించారు. అదేవిధంగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాలలో విద్యార్థులకు నీవు ఆంటీ డ్రగ్ సైనికుడివి అయితే మత్తు పదార్థ నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకుంటావు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుండి వచ్చిన ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం మందమరి సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల నుండి మార్కెట్ మీదుగా సింగరేణి మైదానం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, సింగరేణి ఏరియా జీఎం ఏ మనోహర్ లు ముఖ్య అతిథులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన కొరకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడు వారిలో వస్తున్న మార్పును గమనిస్తూ, ప్రాథమిక స్థాయిలోనే గుర్తించినట్లయితే, వాటి భారీ నుంచి వారిని కాపాడుకోవచ్చునని తెలిపారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాలలో మత్తు పదార్థాల వినియోగం అధికం కావడంతో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతుందన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంలో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాల్సి ఉంటుందని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఎవరైనా గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ప్రజలందరూ గంజాయి రహిత ప్రాంతంగా గుర్తింపబడటంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువత గంజాయి మత్తు పదార్థాల బారిన పడకుండా, వారి భవిష్యత్తు దృష్ట్యా, మత్తు పదార్థాల సరఫరా, ఉత్పత్తి చేస్తున్న వారిపై ఉక్కు పాదం మోపి, వారి మీద కేసులు పెట్టడంతో పాటు సస్పెక్ట్ షీట్లు సైతం ఓపెన్ చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి ఏరియా జీఎం ఏ మనోహర్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని, దాని కోసం తాము సైతం కట్టుబడి ఉండి, పోలీసులకు సహాయం చేస్తామని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టడంలో స్వచ్ఛందంగా పాల్గొంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమములో మందమర్రి ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసిపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, రామకృష్ణాపూర్ ఎస్ఐ జి రాజశేఖర్, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు, సింగరేణి అధికారులు, యువకులు, పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ సభ్యులు, క్రీడాకారులు, విద్యార్థులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
### మత్తు పదార్థాల విక్రయం, రవాణా చేయడం చట్ట వ్యతిరేకం
### ఎస్పీ బాలస్వామిజి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలి జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో ర్యాలీ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా శిశు వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు. ర్యాలీ నిర్వహణ. జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ శ్రీమతి లక్ష్మీ శారద,జిల్లా ఎస్పీ బాలస్వామి అడిషనల్ ఎస్పీ మహేందర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ,జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా అధికారులు, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం రాందాస్ చౌరస్తా కూడలిలో మానవహారం నిర్వహించి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం మంభోజిపల్లి లోని గీతా స్కూల్లో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి,చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మీ శారద మాట్లాడుతూమన మెదక్ జిల్లాను,రాష్ట్రాన్ని,మన దేశాన్ని అంతర్జాతీయంగా మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించి ఆరోగ్యకరమైన జీవసమాజాన్నిఅభివృద్ధి లోనికి తీసుకురావాలనీ ఏ మందు అయితే మన శరీరాన్ని మనసును నిర్వీర్యం చేస్తుందో హింసకు పురిగొలుపుతుందో అలాంటి దాన్ని మాదకద్రవ్యం కిందే భావించాలని చెప్పారు.గంజాయి,లోకల్ గాఅందుబాటులో ఉంటుందని ఆర్థిక తారతమ్యం లేకుండాపేద ధనిక అనే భేదం లేకుండా క్షణికమైన ఆనందం కోసం ఈ మత్తు పదార్థాలను ఉపయోగించి మీ జీవితం మీ తరాల జీవితం కూడా నాశనం చేసుకుంటున్నారని ఒక్కసారి పునరాలోచన చేయాలని చెప్పారు.మాదకద్రవ్యాల నివారణకు చట్టాలు కఠినంగా ఉన్నాయని నార్కోటిక్ డ్రగ్స్ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు మీకుఅందుబాటులో తెలిసి ఎవరైనా మాదకద్రవ్యాలు తయారు చేస్తున్న రవాణా చేస్తున్న కలిగి ఉన్న అమ్ముతున్న వాటి నిర్మూలనకు మీ వంతు కర్తవ్యం గా మాకు సమాచారం తెలియజేయాలని,వివరాలు గోప్యంగా ఉంచబడతాయని చెప్పారు.మెదక్ జిల్లాలో కల్లు బాగా అమ్ముతున్నారని వాటిలో కూడా మత్తు పదార్థాలు కలుపుతున్నారని వీటివల్ల కూడా చాలా ప్రమాదకరమని వ్యసనపరులను గుర్తించాలన్నారు.గంజాయి అయితే విచ్చలవిడిగా పంటలు పండిస్తున్నారని మీరందరూ రకరకాల గ్రామీణ ప్రాంత వాసుల నుండి వచ్చారు కాబట్టి మీ అందరికీ ఎక్కడ గంజాయి పడుతుందో తెలిసి ఉంటుందని మీ కుటుంబంలో ఎవరైనా డ్రగ్స్ బానిసలై ఉంటేఅలాంటి వివరాలను మాకు తెలియజేసి వారిని విముక్తులు చేయడంలో సైనికులవలె భారత దేశ పౌరులుగా సాటి మనిషిని మత్తుకు బానిసైపోకుండా రక్షించాల్సిన బాధ్యత మనందరి మీద ఉన్నదని చెప్పారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి విలువైన నిండు జీవితాన్ని పాడు చేసుకోవద్దని అన్నారు. మాదక ద్రవ్యాలు అలవాటు వల్ల అవయవాలు దెబ్బ తిని ఆరోగ్యం దెబ్బతిని కాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు మానసికంగా కృంగిపోతానికి, నాడీ వ్యవస్థ మొత్తం దెబ్బతిని ఆరోగ్యం క్షిణించి పోతుందని తెలిపారు. జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.తల్లిదండ్రులు సైతం తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని మత్తు పదార్థాలు అలవాటు పడకుండా చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వం మత్తు పదార్థాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని విద్యార్థి దశ నుంచి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 26 వ తేదీన అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జరుపుకుంతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల వినియాగం అలవాటు ఉన్న వ్యక్తుల సమాచారం పోలీస్, మహిళా శిశు సంక్షేమ శాఖల సిబ్బందికి తెలియ చేయాలని సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యముగా ఉంచుతామని తెలిపారు.ఎస్పీ బాలస్వామి మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటారని యువత, విద్యార్థులు గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడటం వల్ల మానసిక స్థితి సరిగా లేక నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాలలో కొందరు వ్యక్తులు డబ్బు సంపాదన ధ్యేయంగా యువతకు మత్తుపదార్థాలు చాక్లెట్ల తదితర తినుబండారాల రూపంలో అలవాటు చేస్తున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.పోలీస్ శాఖ తరపున నిత్యం గంజాయి ఇతర మత్తు పదార్థాలు రవాణా చేసే వ్యక్తులు విక్రయించే వ్యక్తులపై నిత్యం ఏదో ఒకచోట కేసులు నమోదు చేస్తూనే ఉన్నామని అన్నారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులు యువత గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తే జరిగే అనర్థాలుపై అవగాహన కలిగి వుండాలనీ ఎక్కడైన గంజాయి, మత్తు పదార్థాలు సేవించే వ్యక్తులు గాని విక్రయించే వ్యక్తులు వివరాలు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు ,విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రాందాస్ చౌరస్తాలో డ్రగ్ రహిత జీవన శైలిని అనుసరిస్తానని, డ్రగ్ రహిత సామాజమే లక్ష్యంగా సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేపించారు.

## బాల్య మిత్రునికి అండగా నిలిచిన మిత్రబృందం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రోడ్డు ప్రమాదానికి గురై ఇబ్బందుల్లో ఉన్న బాల్య మిత్రునికి, అతని చిన్ననాటి మిత్రులు అండగా నిలిచి, ఆర్థిక సహాయం అందజేసి, మానవత్వం చాటారు. పట్టణానికి చెందిన బుబత్తుల రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, గాయాల పాలయ్యాడు. విషయం తెలుసుకున్న పట్టణంలోని మేదర బస్తీ ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో రమేష్ తో పాటు 7వ తరగతి చదివిన బాల్య స్నేహితులు అందరూ కలిసి సేకరించిన 17వేల రూపాయల నగదును బుధవారం రమేష్ కుటుంబానికి అందించి, స్నేహభావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు ఏ లక్ష్మీనారాయణ, గట్టు శ్రీనివాస్, సామల సత్యనారాయణ, కే శంకర్, ఎస్ సంపత్, పి



తిరుపతిరెడ్డి, ఎస్ గంగన్న, బొడ్డుపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కార్యవర్గ సభ్యునికి ఘన సన్మానం...



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ఎస్. ఏ. లతీఫ్ కు జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గంలో సభ్యుని ఎన్నిక కావడంతో బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బాన్సువాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై ఎప్పుడు ముందుంటానని, ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని జర్నలిస్టులకు కోరారు. అనంతరం బాన్సువాడ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బైరి సుధాకర్ గౌడ్, కార్యదర్శి గంట చంద్రశేఖర్, సీనియర్ పాత్రికేయులు వై. వి. ప్రసాద్, మోహిన్, హైమద్, సలీం, యూ న్యూస్ ,పోచీరం, పాల్గొన్, డాంగే గంగాధర్, చింతల గంగాధర్, శ్రీధర్, మధుసూదన్ రెడ్డి, మారుశెట్టి హనుమాన్లు ,బర్లా సుధాకర్, గుం డో బా శ్రీనివాస్, రుద్రాంగి అశోక్ గుప్తా, కుమార్, శ్యామ్, శీలం కోటి మహేష్, సతీష్, తోపాటు తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు, పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడితో సమావేశమైన మహంత్ అర్జున్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్ ను బుధవారం యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మహంత్ అర్జున్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై కాసేపు చర్చించారు.



## నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగుల కాలనీలకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సింగరేణి ఏరియా జీఎం ఏ మనోహర్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆయన చతులాపూర్ గ్రామంలో నీటి సరఫరా పైపులైన్ పనుల పురోగతిని అదేవిధంగా కేకే 5 ఫిల్టర్ బెడ్ యొక్క స్థితిగతులను పరిశీలించి, వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎలాంటి వ్యాధులు రాకుండా నీటి క్లోరినేషన్, ఫిల్టరైజేషన్ ను తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ డిజిఎం శ్రీనివాసులు, రామకృష్ణాపూర్ సివిల్ ఎస్ఈ శ్రీధర్, సివిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
27-06-2024



## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

### జడ్జ్ టిఎస్పి భార్గవి..




**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు జడ్జ్ టి ఎస్ పి భార్గవి ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వ్యతిరేక దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు. యువత, ప్రజలు, మాదకద్రవ్యాల అలవాటు బాటన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ కృష్ణ ,బార్ అసోసియేషన్ బాన్సువాడ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, ఎస్సై జగన్నాథం, తదితరులు, పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనం పైనుండి పడి, వ్యక్తి మృతి.



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

మాక్లూర్ మండల చికిలి గ్రామానికి చెందిన వ్యక్తి ద్విచక్ర వాహనం పైనుండి పడి, మృతి చెందిన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. చికిలి గ్రామానికి చెందిన సి.హెచ్ (చిక్కెల) గంగాధర్ 58 సంవత్సల వ్యక్తి, మంగళవారం రాత్రి పొలంపనుల నిమిత్తం పొలానికివెల్లి, వచ్చేసమయములో, టిఎస్.16 .ఈ ఈ 3453 నంబరుగల, ప్యాషన్ ప్రో, ద్విచక్రంవాహనం పై పడి గాయాలు కాగ, చికిత్స నిమిత్తం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు.చికిత్సపొందుతూ బుధవారం తెల్లవారు జామున మృతచెందాడని మాక్లూర్ ఎస్ ఐ తెలియజేశారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు యున్నారని, వారికి పెళ్లిళ్లు జరిగాయని, మృతుని భార్య రుక్మాబాయి పిర్యాదు మేరకు, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు మాక్లూర్ ఎస్ ఐ సుదీర్ రావు తెలిపారు.

## ఘనంగా అల్లందేవి చెరువు మాజీ సర్పంచ్ సుర్వీ యాదయ్య గౌడ్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న పత్రికా విలేకరులు



**థాంక్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

సంస్థాన్ నారాయణపురం మండలం ఎల్లందేవి చెరువు మాజీ సర్పంచ్ సూర్వి యాదయ్య గౌడ్ జన్మదిన వేడుకలు నారాయణపురం మండల పత్రికా విలేకరులందరూ కలిసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ రిపోర్టర్లు నరసింహ్మ,చిలువేరు అంజయ్య, కొండ శ్రీను,ఉప్పల వెంకటేశం, గంగాపురం సాయి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి జరిగింది.. మందడి శ్రీనివాస్ రావు

### కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్ అన్ని విధాలుగా అభివృద్ధి...



**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**

కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం కల్వరి టెంపుల్ నుంచి 4వ పేజ్ ఎస్ టి పి ప్లాంట్ వరకు నిర్మాణంలో ఉన్న వాటర్ పైప్లైన్ పనులను పరిశీలించారు ..ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా సూచించారు ..ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల సంప్రదిస్తే అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటామని ..ఆనాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహాయ సహకారాలతో డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని గుర్తు చేశారు.. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ డీజీఎం సంశీద్..మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు..

## బ్లడ్ డిజాస్టర్ బోన్ మారో సాఫ్ట్ ప్లాంట్ సక్సెస్ రేటు 80 నుంచి 90 శాతానికి మించింది

### బ్లడ్ క్యాన్సర్ విషయంలో ఉన్న అపోహలపై ఆందోళన చెందవద్దు

### చికిత్స ద్వారా సాధారణ ఆరోగ్యమైన జీవితాన్ని జీవించవచ్చు

### ఆధునిక నాగరికతతో క్యాన్సర్ వ్యాధి పెరిగేందుకు ఎన్నో కారణాలు

### ప్రజల్లో చైతన్యం లేకపోవడం.. మరో ప్రధాన కారణం

### దీనిపై అవగాహతోనే వ్యాధిని నిర్మూలించవచ్చు

### క్యాన్సర్ తో బాధపడుతున్న వారి శాశ్వత పరిష్కారం కోసం అండగా నిలుస్తాం

### యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు గణేష్ జైషేత్వాల్ వెల్లడి




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

బ్లడ్ క్యాన్సర్ పై ఉన్న అపోహల విషయంలో ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని, దీనిపై నిర్వహించే అవగాహనతోనే వ్యాధిని నిర్మూలించుకోవచ్చని యశోద హాస్పిటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ గణేష్ జై శెత్వాల్ వెల్లడించారు. నేటి రోజుల్లో ప్రజల్లో ప్రతి ఒక్కరిలో బ్లడ్ క్యాన్సర్ వ్యాది గ్రస్తులు ఎక్కువయ్యారని, 2024 సంవత్సరంలో ఈ క్యాన్సర్ తో బాధపడే బ్లడ్ డిసార్డర్ బోన్ మారో ఫాస్ట్ ప్లాంట్ సక్సెస్ రేట్లు 80% నుంచి 90% కు మించిపోయాయని హైదరాబాద్ హైటెక్ సిటీకి చెందిన ప్రముఖ వైద్యులు జై షేత్వార్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ హాస్పిటల్ లో బ్లడ్ క్యాన్సర్, బ్లడ్ డిజాస్టర్ పై విజయం సాధించిన ప్రపంచ రక్త మజ్జ మార్పిడి అవగాహన మాసం సందర్భంగా కాంకర్స్ తో ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ రుగ్మతలు పూర్తిగా నయం చేయడమే కాకుండా ఈ చికిత్స ద్వారా సాధారణ రోగుల ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ బ్లడ్ క్యాన్సర్ ను ద్రవ క్యాన్సర్ అనే పేరుతో కూడా పిలవబడడం జరుగుతుందన్నారు. ఇందులో లుకేమియా, లింఫోమా, మల్టిపుల్ మైలోమా వంటి వివిధ రకాల క్యాన్సర్లు ఇలాంటివి ఉన్నాయని ఆయన వివరించారు. మన భారత దేశంలో తెలంగాణలో బ్లడ్ క్యాన్సర్ తో బాగా పదే వారు ప్రత్యేకంగా పెరుగుతూనే ఉన్నారని, దీనికి కారణం ఆధునిక నాగరికతతో సహా అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. బ్లడ్ క్యాన్సర్ ప్రజల్లో అవగాహన లేకపోవడానికి కారణం ప్రజల్లో చైతన్యం లేకపోవడమే ముఖ్య కారణం అని ఆయన స్పష్టం చేశారు. బ్లడ్ క్యాన్సర్, బోన్ క్యాన్సర్లలో అనేక రకమైన ఎంతోమంది క్యాన్సర్ సమస్యలతో బాధపడుతున్నారని, వారందరికీ శాశ్వత పరిష్కారం కోసం యశోద హైటెక్ సిటీ యాజమాన్యం అండగా నిలుస్తుందన్నారు. ఇలా ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టిన ఘనత తమది అన్నారు. అదేవిధంగా తమ ఆసుపత్రిలో పేద ప్రజలకు క్యాన్సర్ తో బాధపడే వారికి కూడా ప్రత్యేక వైద్య సదుపాయాలు రాయితీ కూడా అందిస్తామన్నారు. దేశంలో రోజు రోజుకు పెరిగిపోతున్న బెడ్ క్యాన్సర్లు నియంత్రించేందుకు యశోద హాస్పిటల్ వైద్యం అందు బాటులో ఉందని ఆయన వెల్లడించారు.

## ఏబీవిపి ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

ఏబీవీపీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగినది ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్న విద్యార్థులకు ఎప్పటి వరకు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ పంపిణీ చేయలేదు అలాగే ప్రైవేట్ విద్యా సంస్థలు వసూలు చేస్తున్నటువంటి అడ్డగోలు ఫీజులు అరికట్టడంలో విఫలమైంది అధిక ఫీజులు నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని సకాలంలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు దుస్తులు అందించాలని విద్యాసంస్థల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బందు చేయడం జరిగినది ఈ బంధు కార్యక్రమంలో భాగంగా రావినూతల బోనకల్ ముష్టికుంట్ల గ్రామాలలో విద్యాసంస్థలను బంద్ చేపించడం జరిగినది ఈ కార్యక్రమంలో , ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి సురేష్ మండల నాయకులు బంధం నాగేశ్వరరావు దొంతు రాధాకృష్ణ దొంతబోయిన సురేష్ సుధాకర్ మరియు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## డ్రగ్స్ రహిత సమాజం కొరకు అందరు కృషి చేయాలి : ఎస్సై మధుబాబు




### కళాశాల విద్యార్థులతో ర్యాలీ

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

బోనకల్ మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ర్యాలీ నిర్వహించి, కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజలు అధికారులచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ ఉండాలని, చెడు అలవాట్లు ప్రబలకుండా చిన్న వయసులోని కట్టడి చేసి క్రమశిక్షణతో పెంచాలని సూచించారు.యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సువర్ణ బాబు, కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ, కళాశాల అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి వలలో వెల్దండ ఎస్ఐ

నాగర్కర్నూల్ జిల్లా, వెల్దండ ఎస్ఐ రవి రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కారు. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఈ సంఘటన వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రానికి సమీపంలోని ఓ స్టోన్ క్రషర్ వద్ద వారం రోజుల క్రితం జిలెటిన్ స్టిక్స్ దొంగతనం జరిగింది. ఈ విషయంలో ఈ నెల 17న ఎస్ఐ నలుగురి దొంగలను పట్టుకుని రిమాండ్‌కు పంపారు. పట్టుబడ్డ వ్యక్తులు దొంగతనం చేసిన జిలెటిన్ స్టిక్స్‌ను ఆమనగల్, కల్వకుర్తి, ఊర్కొండ పేట ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులకు అమ్మారు. విచారణ పేరుతో వారిని స్టేషన్‌కి పిలిపించారు. ఈ క్రమంలో కల్వకుర్తి పట్టణానికి చెందిన దేరంగుల వెంకటేష్‌తో పాటు ఆమనగలు, ఊర్కొండ పేటకు చెందిన వారిని డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ చేసినట్లు సమాచారం.

## విజయవంతంగా అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, అవగాహన

### ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన జిల్లా జడ్జ్, డిఎల్ఎస్ఏ చైర్మన్ సునీత కుంచాల

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ అవగాహన కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి జిల్లా కోర్టు ప్రాంగాణములో గల జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ మీటింగు హాలు వరకు అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం జిల్లా న్యాయ సేవ సంస్థ మీటింగు హాలులో జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి సునీత కుంచాల, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జ పద్మావతి ముఖ్య అతిథులుగా హాజరై అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై పాఠశాల, కళాశాలల విద్యార్థులకు, యువతకు సందేశాన్నిచ్చి సూచనలను చేశారు. తదుపరి డ్రగ్స్ దుర్వినియోగం పై ఎస్. ఎస్. ప్రసాద్ ఒక లఘు చిత్రాన్ని నిర్మించి ముఖ్య అధితుల చేతులమీదుగా యూట్యూబ్ లో లఘు చిత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై రాష్ట్ర కార్యాలయము, తెలంగాణ ప్రభుత్వము సరఫరా చేసిన గోడ ప్రతులను ముఖ్య అధితుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ సునీత కుంచాల, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ, సీనియర్ సివిల్ జడ్జ పద్మావతి, జిల్లా ప్రొబేషన్ ఆండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ కే. మల్లారెడ్డి, అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ప్రతిమా రాజ్, ఇండియన్ సైకియార్టిక్ సొసైటీ తెలంగాణా బ్రాంచ్ జనరల్ సెక్రెటరీ, ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ఆకుల, జిల్లా సంక్షేమ అధికారిణి ఎస్. కే. రసూల్ బీ, ఎన్ వై కే కోఆర్డినేటర్ బి. శైలీ, జె సి ఐ అల్యూమిని క్లబ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జీలకర్ర విజయానంద్, స్వచ్ఛంద సంస్తలు, స్నేహా సొసైటీ సెక్రెటరీ డాక్టర్ సూరి సిద్దయ్య, గ్రేసీ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు ఆర్. శోభా రాణి, పలువురు న్యావవాదులు, జిల్లా మైనారిటీ రెసిడేన్షియల్ పాటశాల, కళాశాల, కాకతీయ కళాశాల, ఇతర ప్రభుత్వ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, అంగన్వాడీ సి.డి.పి.వో.లు, సూపర్వైజర్లు, టీచర్లు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయ సిబ్బంది, రాష్ట్ర స్థాయి నుంచి నియమించబడిన కమ్యునిటీ కో-ఆర్డినేటర్ షేఖ్ వసీం పాల్గొని చివరగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతిజ్ఞను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులకు ఎన్. సిసి సర్టిఫికెట్లు ప్రధానం

**టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్**



బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు ఎన్ సి సి సర్టిఫికెట్లను బుధవారం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రసన్న దేవి.స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కోడూరు సాయ గౌడ్.విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఎన్సీసీ ఆఫీసర్ అనిల్ కుమార్.ఉపాధ్యాయులు.పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

TIMES OF VARTHA (27-06-24)ff_times of varha main (13-2).qxd 6/27/2024 6:09 AM Page 6



# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘాలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



టైమ్స్ ఆఫ్ వార్త – ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ ఆద్వర్యంలో శేరిలింగంపల్లి మండలం మియాపూర్ మదిన గూడ గ్రామ పంచాయతీ లో సర్వేనెంబరు 100,101 గల ప్రభుత్వ భూమిని భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ శేరిలింగంపల్లి తహసిల్దార్ డిప్యూటీ కలెక్టర్ వెంకట్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది .ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ అధ్యక్షులు అనంతయ్య మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా అధికారులకు మరియు రాజకీయ నాయకులకు పలు విజ్ఞప్తులు వినతి పత్రాలు సమర్పిస్తున్నాము అత్యంత సుందరమైన విలాఁ వంతమైన మరియు ఎత్తైన భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులు నివసించడానికి మాత్రం చిన్న చిన్న రేకుల కిరాయి ఇండ్లలో ఉంటూ జీవనం గడుపుతున్నారు అలాంటి మా కోసం వెంటనే స్పందించి ఇండ్ల స్థలాలను ఇచ్చి వారికి పట్టాలు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం జాతీయ వైస్ చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలకు ఎన్నిసార్లు వినతిపత్రాలు విన్నవించిన బడుగు బలహీన వర్గాలైన పేద ప్రజలను విస్మరించారని,ఈ ప్రభుత్వ మైనా బడుగు బలహీన వర్గాల నిరుపేదలైన అర్హులకు తక్షణమే ఇండ్ల స్థలాలు కేటాయిం వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు,భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం వైస్ చైర్మన్ భేరి రామచందర్ యాదవ్,జేఏసీ అధ్యక్షులు బ్యాగరి అనంతయ్య,జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సతీష్ పప్పుల లక్ష్మీనారాయణ, జాతీయభవన నిర్మాణ కార్మిక సేవా సంఘం ఉపాధ్యక్షులు పోలేపాక వెంకన్న,వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఉప్పరి కృష్ణయ్య,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మాచనపల్లి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ స్కేటర్ తేజేష్ పడిగను ఘనంగా సత్కరించిన పోలీస్ అధికారులు

**ప్రపంచ స్కేట్ ఛాంపియన్షిప్ లో మరిన్ని పతకాలు సాధించాలి :**

**బాలానగర్ ఏసీపీ హనుమంతరావు రావు, సీఐ నవీన్ కుమార్**




టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

ఇంటర్నేషనల్ స్కేటర్ తేజేష్ పడిగ ఈ నెల 13 నుండి 17వరకు జరిగిన అంతర్జాతీయ స్కేటింగ్ ఓషియానియా పసిఫిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో ఇన్లైన్ (ఇన్లైన్ ) ఫ్రీ స్కేటింగ్ లో "బంగారు పతకం", సోలో డాన్స్ లో "వెండి పతకం" మరియు ఫ్రీ స్కేటింగ్ లో "కాంస్య పతకం" సాధించి భారత దేశ కీర్తిని ఇనుమడింపచేసాడు.ఈ సందర్భంగా తేజేష్ మాట్లాడుతూ ఇప్పటిదాకా జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ విభాగాలలో మొత్తం 93 బంగారు పతకాలు, 38 వెండి పతకాలు,21 కాంస్య పతకాలతో కలిపి మొత్తం 152 పతకాలు సాధించానన్నారు. సెప్టెంబర్లో ఇటలీ జరగబోయే ఛాంపియన్షిప్ కోసం ప్రభుత్వం దాతల సహకారం కావాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా బాలానగర్ ఏసీపీ హనుమంతరావు రావు బాలానగర్ సీఐ నవీన్ కుమార్ పతకాలు సాధించిన తేజేష్ ని ప్రత్యేకంగా పిలిపించుకొని ఘనంగా సత్కరించారు. సెప్టెంబర్లో జరగబోయే ప్రపంచ స్కేట్ ఛాంపియన్షిప్ లో మరిన్ని పతకాలు సాధించాలని ఆశీర్వదించారు....

## మైక్రో ఏటీఎం ద్వారా పాసుబుక్ ప్రింటింగ్ సదుపాయం



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర వద్ద మైక్రో ఎటిఎం ద్వారా పాసు బుక్ ప్రింటింగ్ సేవలు ఈరోజు ప్రారంభించడం జరిగింది ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలో ఇదివరకు ఎప్పుడు లేని విధంగా మైక్రో ఏటీఎం ద్వారా సిద్దిపేట రీజియన్ నిజాంపేట బ్రాంచ్ చల్మెడ గ్రామంలో ఏపీజీవీబీ బ్యాంక్ మిత్ర తుమ్మల రమేష్ గారి వద్ద ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలోని బ్యాంక్ సేవలు లభిస్తాయని అన్నారు అదేవిధంగా అటల్ పెన్షన్ యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్స్ యొక్క సేవలు బ్యాంకు మిత్ర వద్ద సేవలు అందించబడతాయని అన్నారు.అలాగే పాస్ బుక్ ప్రింటింగ్ తీసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఫీల్డ్ ఆఫీసర్ భాస్కర్, నిఖిల్, ఐరిక్స్ డిస్టిక్ మేనేజర్ శంకర్, ఛానల్ మేనేజర్ వెంకటేష్ బ్యాంకు మిత్రాలు కిసరి రవి, అవదుత మురళి, కొండల్ గౌడ్ మరియు గ్రామ ప్రజలు డ్వాక్రా మహిళలు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి బొగ్గు గనులు సింగరేణికే కేటాయించాలి

**ఇతర పరిశ్రమలకు కేటాయిస్తే సహించం**

**టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిలో నూతన బొగ్గు గనుల పై సర్వ హక్కులు తెలంగాణ ప్రజలదేనని, వేలం పాటలో ఇతర సంస్థలకు బొగ్గు గనులు కేటాయిస్తే సహించబోమని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని టీబీజీకేఎస్ యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణిలో ఎలాంటి వేలం పాటలు లేకుండా సంస్థకు కేటాయించే విధంగా కృషి చేస్తామని వాగ్దానాలు చేసి, గెలిచిన అనంతరం వాటిని ఆ పార్టీలు మర్చిపోయారని ఆరోపించారు. సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించే విధంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి వెళ్లి, ప్రభుత్వాన్ని ఒప్పించే ప్రయత్నం చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో గనులను ఇతర సంస్థలకు వేలంపాటలో పోగొట్టుకుంటే సింగరేణి మనుగడ దెబ్బతింటుందని, నిరుద్యోగ యువత నిరుత్సాహం చెందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా సింగరేణిలో గత సంవత్సరం వచ్చిన వాస్తవ లాభాల వాటాను యాజమాన్యం వెంటనే ప్రకటించాలని, దానిలో 35శాతం లాభాల వాటాను జులై లో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ చెన్నూరు ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, కేంద్ర కమిటీ నాయకులు బడికెల సంపత్, నాయకుడు ఓ రాజశేఖర్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జె రవీందర్, నాయకులు అందె శ్రీకాంత్, సారంగపాణి, కొండల్ రావు, సీపెల్లి సాగర్, బెల్లం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై అధిక ఫీజుల వసూళ్లపై ఎంఈఓకు ఫిర్యాదు



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాల యాజమాన్యంపై మండల కేంద్రానికి చెందిన విద్యార్థుల తల్లితండ్రులు బుదవారం మండల విద్యాశాఖ అధికారి రామారావుకు ఫిర్యాదు చేశారు. మండల కేంద్రానికి చెందిన సారంగాపూర్ మల్కయ్య పిల్లలు అంజయ్య, గంగామణి, అనే విద్యార్థులు స్తానిక వాగ్దేవి పాఠశాలలో ఒకటి నుండి 5తరగతుల వరకు విద్యాబ్యాసం చేశారు. ప్రస్తుతం వారిని తల్లితండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి టీసి, బోనాఫైడ్, దృవీకరణ పత్రాలు అడగగా గత కొంత కాలంగా బకాయి వున్న ఫీజు డబ్బులు చెల్లిస్తేనే దృవీకరణ పత్రాలు ఇస్తం, లేదంటే ఇవ్వనని మొండి కేయడంతో విద్యార్థుల తల్లి తండ్రులు స్తానిక ఎంపిటిసి షేక్ జావిద్ బాబాను ఆశ్రయించారు. దీంతో ఎంపిటిసి బాబా సదరు పాఠశాల యజమాని వద్దకు వెళ్లి ప్రశించగా రూ.25 వేల ఫీజు బకాయిలు చెల్లిస్తేనే దృవీకరణ పత్రాలు ఇస్తాం, లేదంటే లేదని మొండి కేయడంతో ఎంపిటిసి బాబా విజప్తి మేరకు రూ.18000 కు ఒప్పించి దృవీకరణ పత్రాలు ఇచ్చేలా మంగళవారం సెటిల్మెంట్ చేశారు. ఇందుకు అంగీకరించిన పాఠశాల యజమాని బుదవారం వచ్చి సర్టిఫికెట్లు తీసుకెల్ల మని చెప్పడంతో విద్యార్థుల తల్లితండ్రులు బుదవారం పాఠశాలకు వెల్లగా కరోనా సమయంలో మల్కయ్య కుమారుడు అంజీకి సంబందించిన బకాయి కూడా వుందని అవి చెల్లిస్తేనే ఇద్దరు విద్యార్థుల సర్టిఫికెట్లు ఇస్తా లేదంటే ఎవరికి చెపుతారో చెప్పుకొండంటూ విద్యార్థుల తల్లితండ్రుల ను బెదిరించారు. దీంతో విద్యార్థుల తల్లి తండ్రులు మండల విద్యాశాఖ అధికారి రామారావును కలిసి పాఠశాల యజమానిపై ఫిర్యాదు చేశారు.ఇందుకు స్పందించిన ఎంఈఓ పాఠశాల యజమానితో ఫోన్లో మాట్లాడే ప్రయత్నం చేయగా పాఠశాల యజమాని ఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు. ఈ విషయమై విచారణ జరిపి తగుచర్యలు తీసుకుంటామని ఎంఈఓ రామారావు తెలిపారు.

## గుజరాత్ రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలు పేతురికంగా సేవా ఉద్యమం

**ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ సేవాదళ్ రాష్ట్ర నాయకులు మహమ్మద్ వాజిద్, శకుంతల రెడ్డి అరెస్ట్**

టైమ్స్ ఆఫ్ వార్త : యాదాద్రి



జాతీయ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు లాల్ జి దేశాయ్ పిలుపుమేరకు గుజరాత్ రాష్ట్రంలో గత 32 సంవత్సరాలుగా గుజరాత్ బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గుజరాత్ రాష్ట్రం రాజ్ కోటి లో చేపట్టిన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సేవాదల నాయకులు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ గుజరాత్ రాష్ట్ర సేవాదళ్ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ నల్గొండ ఉమ్మడి జిల్లా సేవాదళ్ నాయకులను ఆ రాష్ట్ర పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ విభాగం అధ్యక్షులు మిద్దెల జితేందర్, ఎండి వాజిద్, శకుంతల రెడ్డి, మధు, సద్గుణ రావు అరెస్ట్ అయినట్టు, ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ టెలిఫోన్ లో టైమ్స్ ఆఫ్ వార్తతో తెలిపారు.

## విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రైవేట్ స్కూల్లో 25శాతం సీట్లు పేద ప్రజలకు కేటాయించాలీ

**హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ**



టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం

మునుగోడు నియోజకవర్గంలోని సంస్థన్ నారాయణపురం మండలంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల నాయకులు ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్ట్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,మునుగోడు నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి నర్రీ స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ప్రవేశాలు జరుగుతున్నాయి కాబట్టి విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రతి ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లలో ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజలకు 25% సీట్లను కేటాయించాలని మనకు విద్యా హక్కు చట్టం 2009 ఒక ప్రాథమిక హక్కుగా ఈ యొక్క చట్టంలో పొందుపరచడం జరిగింది. కాబట్టి ప్రతి యొక్క సామాజిక కార్యకర్త పేద ప్రజలకు ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులకు ప్రతి ప్రైవేటు అండ్ కార్పొరేట్ స్కూల్స్ లలో ఉచిత ప్రవేశాలు ఇవ్వవలసిందిగా పోరాటాలు నిర్వహించాలని ఎవరైనా మమ్ములను సంప్రదించినట్లయితే వారికి న్యాయపరమైన సలహాలు సూచనలు తెలియజేస్తామని విద్యా హక్కు చట్టం సంపూర్ణ అమలు కోసం అవసరమైతే రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. విద్యా హక్కు చట్టం చట్టం గురించి తెలుసుకోవాలంటే 9032550076ని సంప్రదించవచ్చని పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు బాలకృష్ణ,అనిల్ కొలను ఈశ్వర్,ముషం చంద్రశేఖర్, జగన్,అనేకమంది సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డికి సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



డిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి బాధ్యతలు స్వీకరించిన జితేందర్ రెడ్డిని రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, చామల కిరణ్ కుమార్ రెడ్డి యువసేన నాయకులు హిరేకారి శ్రీనివాస్ ఢిల్లీలో కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ రాక్షస అరాచక పాలనను కాంగ్రెస్ పార్టీ ఎండగట్టారన్నారు. నియంత పాలనను ప్రజలు సహించలేక కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో అభ్యర్థులను గెలిపించారని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేర్చడానికి అడుగులు వేస్తున్నందులకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# యువత భవిష్యత్తుకు నాశనం చేసేది మారకద్రవ్యాల వినియోగం

**డ్రగ్స్,గంజాయి వినియోగం వ్యవస్థీకృత నేరాలు చేసేందుకు పుసికొల్పుతుంది**

**వీటి వినియోగ నియంత్రణకు రాజకీయ సంకల్పం.. పోలీసు వ్యవస్థ సమీకృతంగా కృషి చేసిన నాడే నవ సమాజానికి నాంది పలుకుతాం**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



నేటి కంప్యూటర్ ఆధునిక యుగంలో ప్రపంచవ్యాప్తంగా సమాజానికే ప్రమాదకరంగా మారిన డ్రగ్స్ మారక ద్రవ్యాల వినియోగం కోట్లాది యువత జీవితాలను చల్లా చేదురు చేయడమే గాక వ్యవస్థీకృత నేరాలను చేసేందుకు దోహదపడటమేగాక, ఉగ్రవాదం వైపు మొగ్గు చూపే విధంగా నాంది పలుకుతుందని మేధావులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. యువతి,యువకులు మత్తు పదార్థాలకు అలవాట్లు పడుతున్నారంటే నేటి సమాజం తిరోగమనంలో పయనిస్తుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాల్సి ఉందని మేధావి వర్గం అభిప్రాయపడుతుంది. వీటిని పోలీస్ వ్యవస్థ సమ్మర్థవంతంగా నిరోధించకపోతే మారకద్రవ్యాల వినియోగానికి అలవాటు పడిన యువతి యువకులు సామాజికంగా, మానసికంగా, శారీరకంగా, అనారోగ్యాల పాలు కావడమే గాక, భవిష్యత్తును కుంగదీసే ప్రమాదం కొంచెం ఉందని శాస్త్రవేత్తలు స్పష్టం చేస్తున్నారు. నల్లమందు వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంగా 1839 జూన్ 25 న చైనాలో స్పష్టి పలికేందుకు గ్వంగ్ డాంగ్ లోని హ్యూమేన్ లో లిన్ జెక్సు చేపట్టిన ఉద్యమం ఫలితంగా అప్పటి ప్రభుత్వం నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందుకు జ్ఞాపకార్థంగా జూన్ 26 1989 న వియన్నాలో మారకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, భవిష్యత్తు ప్రణాళిక పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించింది. నాటి నుండి ప్రతి సంవత్సరం జూన్ 26న డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణాలపై విద్యార్థిని విద్యార్థులలో చైతన్యం తెచ్చేందుకు పోలీసులు స్వచ్ఛంద సంస్థలు ర్యాలీలు నిర్వహించి సదస్సులు నిర్వహిస్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో అంతర్జాతీయ మారకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాలలో బుధవారం బోనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జెండగే, ఎక్సైజ్ అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసైతే వారి బంగారు భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హితబోధ చేశారు. భువనగిరి మండలం రాయగిరి శివారులోని యూనిటీ ఫార్మసీ కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులతో రాచకొండ పోలీస్ కమిషనరేట్ సౌజన్యంతో ప్రపంచ మారక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులతో మార్గ ద్రవ్యాల వ్యతిరేకతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో బోనీ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు. యూనిటీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ దిన్ ఘోరి యువతకు సందేశమిస్తూ ప్రపంచ దేశాల శాస్త్రవేత్తలు కృత్రిమ మేధస్సును మానవ మేధస్సుకు దీటుగా అభివృద్ధి పరుస్తున్న దశలో బంగారు భవిష్యత్తు కలిగిన యువతి యువకులు డ్రగ్స్, గంజాయి మత్తు వినియోగం బారిన పడకుండా భావితరాలకు మార్గదర్శకులుగా వృద్ధి చెందాలని రఫీ యోద్దీన్ పిలుపునిచ్చారు. అందుకు అనుగుణంగా విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థినీ విద్యార్థులలో చైతన్యవంతంతులుగా చేసేందుకు సైకియాట్రిస్ లతో సమావేశాలు నిర్వహించి వారు మంచి మార్గం పైనించే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు.